మొక్కలు నాటి.. ర్యాలీలు తీసి

- **ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత-మొక్కల పెంపకం ఆవశ్యకతపై అధికారులు ర్యాలీలు తీసి అవగాహన కల్పించారు.

కోల్‌సిటీ: ర్యాలీ ప్రారంభిస్తున్న మేయర్, కమిషనర్ అనిల్‌కుమార్

పెద్దపల్లి: మొక్క నాటి నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

కోల్‌సిటీ, ఆగస్టు 9 : రామగుండంలో చివరి రోజు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మేయర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెప్మా, నగర పాలక సంస్థ, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో అటవీ శాఖాధికారి రహమతుల్లా, ప్రిన్సిపాల్ సంజీవయ్య, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సెక్రెటరీ రాజు, ఈఈ రామన్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధూకర్, మెప్మా టీఎంసీ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, ఆగస్టు9: పెద్దపల్లి పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనంకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం పెద్దమ్మనగర్, బైపాస్ రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 1800 మొక్కలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు, నాయకులు కొలిపాక సంధ్య చిరంజీవి, బెక్కం ప్రశాంత్, షాహిదా సాబీర్ ఖాన్, పాగాల సోనీ శ్రీకాంత్, రాజాం మహంత కృష్ణ, సంపత్, శ్రీమాన్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, అనిల్, శానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, రాముడు, వాణి, ముదిరాజ్ సంఘం నాయకులు నర్సయ్య, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 9: పంచాయతీల పరిధిలో నాటిన మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి బొద్దుల గంగయ్య అన్నారు. మండలంలోని అప్పన్నపేటలో అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుణ్ణాల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధిహామీ ఏపీవో రమేశ్‌బాబు, కార్యదర్శి కల్లెపల్లి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 9: ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లను డ్రైనేజీల్లో వేయవద్దని 8వ, వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి కోరారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా డ్రైనేజీల్లో సిల్ట్‌ను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, సిబ్బంది గద్దల శ్రీనివాస్, కనుకుంట్ల కరుణాకర్, ఈర్ల భూమయ్య, ఆసంపెల్లి ఎల్లమ్మ తదితరులున్నారు.

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 9 : మొక్కల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి కల్పన అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో కల్పన మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ తీశారు. ఇక్కడ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమాదేవి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నరహరి, అధ్యాపకులున్నారు.

ధర్మారం, ఆగస్టు9: ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు విస్తృతంగా చేపట్టారు. బొట్లవనపర్తిలో శ్రమదానం చేసి చెరువు కట్టపై, జీపీ పరిసరాల్లో మొక్కలు నాటారు. నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల గురుకుల విద్యాలయం ఆవరణలో విద్యార్థులు, బోధన సిబ్బంది మొక్కలు నాటారు. ధర్మారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులతో ర్యాలీ తీసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో రమేశ్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజి అధికారి స్వాతి, ఎఫ్‌బీవో స్వాతి, నంది మేడారం టీజీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ విద్యాలయ వీపీ విజయ, జేవీపీ కరుణ, ఏపీవో రవి, టీఏలు, కార్యదర్శులు సతీశ్, ప్రత్యూష,రవి, ఫీల్డు అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సీఏలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ధర్మారం మండల కేంద్రంలో శ్రీ అమ్మ భగవాన్ సేవా సమితి కన్వీనర్ పూస్కూరు రామారావు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటారు.

సుల్తానాబాద్, ఆగస్టు 9 : మొక్కల పెంపకంతోనే ప్రాణావాయువు లభిస్తుందని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం పూసాల రోడ్డులో మొక్కల నాటారు. కార్యక్రమాల్లో జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన , కమిషనర్ శోభా శంకర్, హెహెచ్‌సీ సూపర్‌వైజర్ రోజా, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, మేనేజర్ అలీమొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 9: మండలంలోని కాట్నపల్లి, గర్రెపల్లి గ్రామాల్లో శుక్రవారం అధికారులు వన మహోత్సవంలో మొక్కలను నాట్టారు. విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ తీశారు. ఇక్కడ ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు, కార్యదర్శులు రమేశ్, లచ్చయ్య, తదితరులున్నారు.

ధర్మారం: నంది మేడారం బాలికల గురుకుల విద్యాలయంలో మొక్కలు నాటుతున్న సిబ్బంది

అనాథ పిల్లలను ఆదుకుంటాం

- **ఎమ్మెల్యే విజయరమణారావు**

ఆశన్నపల్లెలో అనాథ పిల్లలకు సాయం అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 9: మండలంలోని ఆశన్నపల్లెలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. ఆశన్నపల్లెకు చెందిన మంద అయిలయ్య క్యాన్సర్ వ్యాధినపడి మృతి చెందగా, అతని భార్య భాగ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి పిల్లలు మంద అభిలాష్, మనీషాలు అనాథలయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం వారిని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇద్దరికి పైచదువులకు తోడ్పాటు అందిస్తానన్నారు. లక్కమారి కాపు సంఘం రాష్ట్ర నాయకులు రూ.75వేలు ఆర్థిక సాయం చేయగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు మునీర్, మంద వెంకన్న, కదురు రాజిరెడ్డి, శివరామకృష్ణ, మోహన్, లక్కమారి కాపు సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఓదెల/సుల్తానాబాద్, ఆగస్టు 9: ఓదెల మండలంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాలకు విద్యుత్‌శాఖ తరపున మంజూరైన పరిహారాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం అందజేశారు. జీలకుంట గ్రామ శివారులో మేకలు కాస్తుండగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలానికి చెందిన కొమ్ము కొమురయ్య విత్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ కుటుంబానికి రూ.5ల క్షల పరిహారం చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అలాగే రూపునారాయణపేటకు చెందిన వనపర్తి రమణయ్య ఎడ్ల పొలంలో విద్యుత్ షాక్ తగిలి మరణించగా, మంజూరైన రూ.40వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇక్కడ విద్యుత్ అధికారులు,నాయకులున్నారు.

క్విట్ ఇండియా డే స్ఫూర్తితో పోరాడుదాం

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 9: కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దీనికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉన్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాయలం ఆవరణలో గొడపత్రికలు చూపుతు నిరసన చేపట్టారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి, సీపెల్లి రవీందర్, ఆర్ల సందీప్, జిల్లేల ప్రశాంత్, గోరింక సురేశ్, వెంకటస్వామి, కుక్క అన్వేశ్, రాజేశ్, క్యాదాసి లక్ష్మి, కనకలక్ష్మి, తదితరులున్నారు.

జ్యోతినగర్, ఆగస్టు 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికుల కనీస వేతనాల జీవోలను సవరించాలని ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్టీపీసీ లేబర్‌గేట్‌లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ జేఏసీ సీఐటీయూ నాయకులు శంకర్, లక్ష్మారెడ్డి, ఐఎఫ్‌టీ యూ నాయకులు చిలుక శంకర్, జమీల్, యూనియన్ల నాయకులు రాజమల్లయ్య, శ్రీనివాస్, రాఘవరెడ్డి, మల్లేశ్, తదితరులున్నారు.

రామగిరి, ఆగస్టు 9 : క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాడుదామని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే సందర్భంగా సింగరేణి ఓసీపీ-2లో శుక్రవారం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఇక్కడ నాయకులు దొమ్మటి కొమురయ్య, వెంకటేశ్వర్లు, ఎంఆర్‌సీ రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, చారి, మంగయ్య తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

RENT / LEASE

★అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE

★అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219

TO-LET

★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సోలార్ లైట్ల బిగింపు

రామగిరి ఆగస్టు 9 : నాగేపల్లిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లను శుక్రవారం బిగించారు. ఆర్జీ-3 ఓసీపీ-1 విస్తరణలో భాగంగా 2021లో ప్రజాభిప్రాయ సేకరణలో అప్పటి సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ అభ్యర్థన మేరకు రెమిడేషన్ ప్లాన్ కింద ఓసిపి-1 ప్రాజెక్టు ఆఫీసర్ రెమిడేషన్ ప్లాన్ చైర్మన్ నలజాల రాధాకృష్ణ సోలార్ లైట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనులను ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కొలగూర కిషన్ ఆధ్వర్యంలో గ్రామంలో సోలార్ లైట్లు బిగించినట్లు తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు .

సేవల్లో ముందుండాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 9: పెద్దపల్లి జిల్లాలో ఏక్కడా ప్రమాదం జరిగిన 108, 102 సర్వీస్‌ల్లో పనిచేసే సిబ్బంది 10 నిమిషాల్లో అక్కడికి చేరాలని, అత్యవసర సేవల్లో సిబ్బంది ముందుండి పనిచేయాలని ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్ర 108, 102 సర్వీసుల హెచ్‌ఆర్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కిషోర్ సూచించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన ఆవరణలోని 108, 102 ,అంబులెన్స్‌లను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఇక్కడ 108 మేనేజర్ సలీం, జిల్లా కో-ఆర్డినేటర్ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

పుట్టిన రోజున సామాజిక సేవ

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 9: తెలంగాణ రాష్ట్ర జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్స్, రిటైర్డు ఉద్యోగుల సన్స్, అండ్ డిపెండెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రామగుండంలో ఆయన స్నేహితులు, ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ షమీమ్ సుల్తానా పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని తబితా ఆశ్రమంలో చిన్నారులకు స్టేషనరీ సామాగ్రి అందజేసిన వారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుర్చీలను బహూకరించారు. అనంతరం మజీద్ టర్నింగ్‌లో పలువురు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు ప్రతాప్‌చారి, కిరణ్‌కుమార్, సుధ, రవళి, ప్రసాద్‌తో పాటు తదితరులున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 9: మండలంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన వృద్ధుడు షేక్ అంకూస్ (60) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు అంకూస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతుండే వాడన్నారు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంకూస్ భార్య ఫాహిమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

11 ఇంక్లైన్ గనిని సందర్శించిన జీఎం

గోదావరిఖని, ఆగస్టు 9: జీడీకే 11 ఇంక్లైన్ గనిని శుక్రవారం సింగరేణి ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్ సందర్శించారు. జీఎం సభ వేదిక వద్ద షిఫ్ట్ ఉద్యోగులతో గని అధికారులతో రక్షణ, ఉత్పత్తి గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇక్కడ గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఇన్‌చార్జి మేనేజర్ బీ మల్లేశం, గ్రూప్ ఇంజినీర్ రాందాస్, డీవైఎస్ఎస్ హనుమండ్లు, పిట్ ఇంజినీర్ రాకేశ్ ఉన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 9: కోర్టు డ్యూటీ అధికారులు బాధితులకు న్యాయం జరిగేలా, పోలీసులపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్స్ ఆఫీసర్‌కు నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడారు. నేరస్తులు శిక్షల నుంచి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. నేరస్తులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం పడుతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆదనపు డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని, పెద్దపల్లి, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ఎం రమేశ్, జీ కృష్ణ, వెంకటేశ్వర్లు, రవి కుమార్, ఇతర విభాగాల ఏసీపీలు రాఘవేంద్రరావు, ప్రతాప్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ బుద్ధె స్వామి, పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఉన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 9: కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో 8,9,10వ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు శుక్రవారం నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సునీత, పూర్వ విద్యార్థులు నార్ల వెంకన్న, రావికంటి హరిప్రసాద్, కట్కూరి సత్యనారాయణరెడ్డి, వెనిశెట్టి రాజమల్లయ్య, కేతుపెల్లి మాధవరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

స్వచ్ఛ శుక్రవారంపై అవగాహన ర్యాలీ

మంథని: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మంథని, ఆగస్టు 9: మంథని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేశ్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ శుక్రవారంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొన్నారు. పట్టణ చౌరస్తాలో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు బ్యానర్లు, ప్లకార్డులతో ర్యాలీ తీశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, కొట్టే పద్మ రమేష్, విజయలక్ష్మి, చొప్పకట్ల హనుమంతు తదితరులున్నారు.

మంథని రూరల్, ఆగస్టు 9: మండలంలోని 34 పంచాయతీల్లో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యదర్శులు పారిశుధ్య సిబ్బందితో చెత్తా, చెదారాన్ని తొలగింప చేశారు.

పెద్దపల్లి, ఆగస్టు 9: జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రం చేసుకుంటూ, ప్రైడే డ్రైడేను పకడ్బందీగా నిర్వహించాలని కీటక జనిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీరాములు సూచించారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో బ్రీడింగ్ చెక్కర్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. దోమల నివారణపై సూచనలు చేశారు. ఇక్కడ కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ ఉమామహేశ్వర్, నరేశ్, తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

కమాన్‌పూర్ : ఆదివరాహ స్వామి ఆలయం ఆవరణలో

సల్లంగ చూడమ్మా.. నాగమ్మా.. అంటూ మహిళలు నాగదేవతను భక్తి శ్రద్ధలతో కొలిచారు. పవిత్ర శ్రావణ మాసంలో మొదటి పండుగ నాగుల పంచమి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని పలు ఆలయాల వద్ద గల పుట్టల వద్ద మహిళలు పసుపు, కుంకుమలు ఉంచి కొబ్బరికాయలు కొట్టి నాగదేవతకు మొక్కులు చెల్లించారు. అలాగే, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

-కోల్‌సిటీ/కాల్వశ్రీరాంపూర్/పెద్దపల్లి కమాన్/జ్యోతినగర్/ ముత్తారం/ రామగిరి/మంథని/మంథని రూరల్ /ఓదెల/కమాన్‌పూర్, ఆగస్టు 9

విశ్రాంత ఉద్యోగులకు చికిత్స

గోదావరిఖని, ఆగస్టు 9: సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఇదివరకు సీపీఆర్ఎస్ మెడికల్ కార్డులో ఉన్న ఎనిమిది లక్షల రూపాయలతో నిమిత్తం లేకుండా అదనంగా క్రిటికల్ జబ్బులకు వైద్య చికిత్సకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందుకు కృషిచేసిన ఏఐటీయూసీ నాయకులకు, సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఊషన్నపల్లెలో వైద్య శిబిరం

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 9: మండలంలోని ఊషన్నల్లెలో కూనారం ప్రభుత్వ దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ డాక్టర్ భావన, హెచ్‌ఈవో ఆరెల్లి లక్ష్మణ్, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

ముత్తారం, ఆగస్టు 9: మండలంలోని పోతారంలో మండల ప్రభ్వుత్వ వైద్యుడు డా.అమరేందర్ రావు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ నెత్తేట్ల మహేందర్, కార్యదర్శి జైపాల్, వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ధర్మారం, ఆగస్టు 9: ప్రతి నెలా రెండో శనివారం ధర్మారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ మరమ్మతు దృష్ట్యా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈఈ ఎండీ ఖాసీం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ధర్మారం, బొమ్మారెడ్డిపల్లి, కొత్తపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. అలాగే ఖిలావనపర్తి సబ్‌స్టేషన్‌లో ఉదయం 8:30 నుంచి 10:30 గంటల వరకు మరమ్మతు ఉంటుందని సబ్‌స్టేషన్ ఏఈ సురేశ్ తెలిపారు.

పెద్దపల్లి, ఆగస్టు 9: పెద్దపల్లి టౌన్(గుండంకట్ట), రంగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ పెద్దపల్లి ఏడీఈ ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్, పెద్దకల్వలలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలివేయబడుతుందని తెలిపారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ముత్తారం, ఆగస్టు 9: మండల కేంద్రంలోని ముత్తారం నుంచి కాసర్ల గడ్డకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డుపై గుంతలను తప్పించబోయే క్రమంలో వాహనం అదుపుతప్పి కింద పడగా ముత్తారం మండలం పారుపల్లికి చెందిన ఇనుముల రాజయ్య, నాగరాజుకు గాయాలయ్యాయి. స్థానికులు వీరిని ముత్తారం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రాజయ్య కాలికి బలమైన గాయం కావడంతో పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లాలని వైద్యులు సూచించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 9: పెద్దపల్లి మండలంలోని మూలసాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మహ్మద్ ఫాజిల్, తుమ్మ లక్ష్మన్‌ను సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. ఇక్కడ హెచ్‌ఎం సర్దార్ అబ్దుల్ హాయ్‌జావిద్, దబ్బెట రాములు, భైరి రమణయ్య, అంకతి సంజీవ్, లోకిని సదానందం, మానుపాటి రాజన్న, బాదం జ